Government Degree College – Shadnagar
Ranga Reddy – Dist (509216)
Affiliated to Palamuru University – Mahabubnagar
Mobile No.9490333660
Mail id: gdc.shadnagar@gmail.com

# Project work 2021-22

Government Degree College Shadnagar

*Affiliated to Palamuru University*

## DEPARTMENT OF HISTORY

## PROJECT WORK

## ON

## "K Chandrashekhar Rao"

**By:-**

K Divya
19033067129517
K Mohan
19033067129518
U Mounika
19033067156515
R Sushmita
19033067156508
G Nandini
19033067156502

**Under the supervision of**
**B Srinivas**
**Asst. professor of History**

**Principal**

Principal
GOVT. DEGREE COLLEGE
SHADNAGAR
Ranga Reddy Dist.

# Declaration

We hereby declare that the project entitled as "K Chandrashekhar Rao" which is being submitted as a study project, is an authentic record of our genuine work done under the guidance of Mr B Srinivas, Assistant professor of History, Government Degree Shadnagar.

| S.N. | Name | Signature |
|---|---|---|
| 1 | K Divya<br>19033067129517 | K. divya |
| 2 | K Mohan<br>19033067129518 | K. mohan |
| 3 | U Mounika<br>19033067156515 | U. Mounika |
| 4 | R Sushmita<br>19033067156508 | R - sushmitha |
| 5 | G Nandini<br>19033067156502 | G - Nandini |

=: కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జీవిత విశేషాలు := K.C.R




# చంద్రుడికో నూలుపోగు

# కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జీవిత విశేషాలు: [K.C.R].

కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మెదక్ జిల్లా "చింతమడక" గ్రామంలో ఫిబ్రవరి 17, 1954న రాఘవరావు, వెంకటమ్మ దంపతులకు జన్మించారు. తెలంగాణ సాధనే ఏకైక లక్ష్యంగా పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటంతో నాలుగు కోట్ల తెలంగాణ తల్లి దాస్య శృంఖలాలను తెంచి సరిహద్దులను ఆవిష్కరించిన మనిషి నేడు గొప్పోడు అయినాడు... నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ అయినాడు. ఎం.ఏ తెలుగు (ఉస్మానియా యూనివర్సిటీ) లో పట్టా పొందారు. కేసీఆర్ 1983సం॥ రాజకీయ పార్టీ అయిన తెలుగుదేశం పార్టీ (T.D.P) లో చేరి 1983లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఉద్యోగం ... గా పనిచేశారు. అనేక ఉద్యమాలు చేసి గెలిచారు. 1989, 94, 99 ఎన్నికల్లో వరుస విజయాలు అందుకున్న K.C.R 1987-88 లో కరువు మంత్రిగా పనిచేశారు. 2001 ఏప్రిల్ 27న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యోగం డిప్యూటీ స్పీకర్ పదవి, శాసన సభ్యత్వం, తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా జలదృశ్యం హోటల్‌లో తెలంగాణ రాష్ట్ర సమితి [T.R.S] ను స్థాపించారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ గారి బాటలో ముందుకు సాగారు. కరీంనగర్‌లో తొలి సభను ఏర్పాటు

చేసి పదవులకు రాజీనామా చేసి ప్రత్యేక ఉద్యమము చేపట్టిన ఆ
పార్టీ సిద్ధాంతం నిలబెట్టి పార్టీ నడిపించి 2004 సం॥
లోక్‌సభకు M.P గా ఎన్నికయ్యారు 2004లో కాంగ్రెస్ పార్టీ తెరాస
మరియు కాంగ్రెస్‌తో కలిసి ఎన్నికల్లో పోటీచేశారు 2004-06 సం॥
కేంద్ర కార్మిక మంత్రిగా పనిచేశారు 2008లో T.D.P తెలంగాణకు
అనుకూలం అని ప్రకటించటంతో 2009 ఎన్నికల్లో జత కలిశారు.
తెలంగాణ వచ్చుడో ..... కేసీయార్ సచ్చుడో అని ప్రకటించి 2009 నవంబర్
29న నిరవధిక నిరాహారదీక్షకు పూనుకున్నారు దీక్ష 11వ రోజుకు
చేరింది. కేసీఆర్ పరిస్థితి చాలా క్షీణించింది. ఉద్యమకారుల దిగివచ్చిన
కేంద్రం డిసెంబర్ 9న రాత్రి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ
ప్రారంభిస్తున్నట్లు ప్రకటన చేశారు 2009 డిసెంబర్ 9న నిరాహార
దీక్షను విరమించుకున్నారు. కాని తరువాత కేంద్రం వెనక్కి ప్రకటన చేయ్యలేదు.
కేంద్రం ఆ సమయంలో కావాలనే J.A.C ఉద్యమాన్ని ఏర్పాటు చేసి
ఉద్యమాన్ని ఉధృతంగా ముందుకు నడిపించారు.

ఈయన వంటావార్పు, రహదారుల దిగ్బంధం, సాగరహారం
సకల జనుల సమ్మె, చలో అసెంబ్లీ, మిలియన్ మార్చ్, బతుకమ్మ లాంటి
అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టారు. 2014లో పార్లమెంట్
సమావేశాలలో బిల్లు ఆమోదంతో AP మరియు ప్రత్యేక T.G.S
రాష్ట్రంలోని ఆయన పోరాటాన్ని చూసి ఇచ్చిన కేసీఆర్ పార్లమెంట్

తెలంగాణ బిల్లును ఆమోదింపజేసేలా చేశారు. చివరి సమయంలో ఉద్యమం ఉధృతంగా సాగిన సమయాల్లో ఉద్యమకారులను ఏకతాటిపై నడిపించి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నేత K.C.R గా పేరు తెచ్చుకున్నారు. ప్రజలు మెదక్ జిల్లా నుండి గెలిపించారు. జూన్ 2, 2014న తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

**తెలంగాణ రాష్ట్ర చిహ్నాలు:-**

ⓐ రాష్ట్రజంతువు = జింక

ⓑ రాష్ట్రపక్షి = పాలపిట్ట.

ⓒ రాష్ట్రవృక్షం = జమ్మిచెట్టు.

ⓓ రాష్ట్ర పుష్పం = తంగేడు పువ్వు.

**తెలంగాణ ముఖ్యాంశాలు:-**

* ఏర్పాటు - జూన్ 2. 2014.
* విస్తీర్ణం - 114.840 చ.కి.మీ
* జిల్లాలు - 10.
* రెవెన్యూ డివిజన్లు - 42.
* పట్టణాలు - 158.
* మునిసిపల్ కార్పొరేషన్లు - 6.

* మున్సిపాలిటీలు = 38.

* నగర పంచాయతీలు = 25

* జిల్లా పరిషత్‌లు = 9.

* మండల ప్రజా పరిషత్‌లు = 443.

* గ్రామ పంచాయతీలు = 8.778.

* రెవెన్యూ మండలాలు = 464.

* రెవెన్యూ గ్రామాలు = 10.761

జనావాసాలున్న గ్రామాలు = 10.128

జనావాసాలు లేని గ్రామాలు = 633.

* కుటుంబాల సంఖ్య = 83.58 లక్షలు

## తెలంగాణ తొలి మంత్రి వర్గం:-

మంత్రులు

① శాఖ

శాఖలు

1. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు. — ముఖ్యమంత్రి.
2. మహమూద్ అలీ — ఉపముఖ్యమంత్రి. (ప్రస్తుతం హోంమం(త్రి))
3. తాటికొండ రాజయ్య — వైద్య ఆరోగ్యశాఖమంత్రి.
4. మధుసూదనా చారి — శాసన సభ స్పీకర్
5. నాయిని నర్సింహారెడ్డి — హోం. శాఖమంత్రి.
6. ఈటెల రాజేందర్ — ఆర్థిక, పౌరసరఫరాల శాఖమంత్రి.
7. జోగు రామన్న — అటవీ, పర్యావరణం.
8. తన్నీరు హరీష్‌రావు. — భారీ నీటిపారుదల శాఖమంత్రి.

⑨ పోచారం (పరిగె) శ్రీనివాస్ రెడ్డి — వ్యవసాయ శాఖమంత్రి.

⑩ తన్నీరు హరీశ్ రావు — [illegible] శాఖమంత్రి.

⑪ కల్వకుంట్ల తారక రామారావు — ఐటీ శాఖమంత్రి.

⑫ పట్నం మహేందర్ రెడ్డి — రవాణా శాఖమంత్రి.

⑬ అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి — దేవాదాయ శాఖమంత్రి.

([illegible])

<u>గమనిక</u>:- జూన్ 2న 2014 న జరిగిన T.R.S ప్రభుత్వ ఏర్పాటులో K.C.R గారి నేతృత్వంలో రాష్ట్ర తొలి మంత్రి వర్గం ఏర్పడింది. (మంత్రులతో కలిసి మొత్తం 12మంది కలరు)

కొమరం × భీమ్ × జీవిత × చరిత్ర!

కొమరం భీమ్ గారు, కొమరం చిన్నాయి మరియు సోంబాయి అనే దంపతులకు జన్మించిన బిడ్డ




తెలంగాణ × ఉద్యమం!!




# ఫస్ట్ పర్సన్ కేసీఆరే - జయశంకర్

''చంద్రశేఖర్‌రావు వ్యక్తిత్వం గురించి ఒకటి రెండు మాటలు చెప్పడం అవసరమనుకుంటాను. ఆయన వ్యక్తిత్వానికి నా దృష్టిలో రెండు పార్శ్వాలున్నాయి.

ఒకటి: తెలంగాణ వాదిగా, రెండవది: ఒక రాజకీయ నాయకునిగా. నేను వ్యక్తిగతంగా యాభై ఏళ్ల నుంచి తెలంగాణ ఉద్యమాన్ని నడిపించిన అనేకమంది నాయకులను చాలా దగ్గరి నుంచి చూశాను. కొంతమందితో కలసి పనిచేశాను. వారందరితో పోల్చినప్పుడు చంద్రశేఖర్‌రావుది ఒక విశిష్టమైన వ్యక్తిత్వం. తెలంగాణ సమస్యతో ముడిపడిన అంశాలన్నింటినీ కూలంకషంగా అధ్యయనం చేసి, విమర్శనాత్మకంగా విశ్లేషించి వాటన్నింటినీ ప్రజలభాషలో ప్రజలకు వివరించడంలో చంద్రశేఖర్‌రావు ఆయనకు ఆయనే సాటి. వాస్తవాలను ఒకవైపు పాలకవర్గాల దృష్టికి తీసుకువచ్చి, వాటి గురించి జనసామాన్యాన్ని చైతన్యపరిచి వారిని ఉద్యమానికి సమాయత్తం చేయడంలో ఆయన అసామాన్య ప్రతిభాశాలి అని నేనే కాదు, ఆయన ప్రత్యర్థులు కూడా అంగీకరిస్తారు.

రెండవది: ఒక రాజకీయ నాయకునిగా చంద్రశేఖర్‌రావు వ్యక్తిత్వం. ఒక్కమాటలో చెప్పాలంటే సమకాలీన రాజకీయ సంస్కృతిలో నిలదొక్కుకోవాలంటే ఏ వ్యవహార శైలి అవసరమో, ఆయన అదే అవలంభించారు. దానికి భిన్నంగా వుంటే రాజకీయ మనుగడే ప్రశ్నార్థకమయ్యేది.''

**2011** ఏప్రిల్‌లో వెలుబుచ్చిన జయశంకర్ సార్ ఈ అభిప్రాయాలు ఎంత వాస్తవమో ఆ తర్వాత జరిగిన చరిత్రే మనకు చెప్పింది. తెరాస ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ ఒక నిర్ణాయక దశకు చేర్చిన విషయాన్ని ఆయనే ఆనాడు సగర్వంగా ప్రకటించారు. అలాగే, 'నమస్తే తెలంగాణ'కు ఇచ్చిన సుదీర్ఘ ఇంటర్వ్యూ (7.6.2011)లో కూడా జయశంకర్ సార్ కేసీఆర్‌పై తన అభిప్రాయాలను మూడు ముక్కల్లో వెల్లడించారు. అవి ఎంతటి వాస్తవాలో ఇప్పటికి ప్రజలకు తెలిసిపోయింది.

- కేసీఆర్‌తో నాకు పరిచయం అయ్యే నాటికే తెలంగాణ విషయంలో నేను చాలామందితో కలసి పనిచేశా. చెన్నారెడ్డి నుంచి చిన్నారెడ్డి దాక. అయితే, కేసీఆర్ ఏ విషయం కూడా కన్విన్స్ కాంది ఒప్పుకోడు. అంతగా అవగాహన ఉన్నవాడు నా మొత్తం అనుభవంలో రాజకీయ నాయకుల్లో ఫస్ట్ పర్సన్ కేసీఆరే.
- తెలంగాణ సమస్యను లోతుగా అధ్యయనం చేసి ప్రజల భాషలో ప్రజల నుడికారంతో ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కేసీఆర్ సక్సెస్ అయ్యారు. సమస్యను అవగాహన చేసుకుని దానిని ప్రజల దగ్గరకు తీసుకెళ్లడంలో నేను కేసీఆర్ పట్ల ఆకర్షితుణ్ణయ్యా.
- ఎలాంటి సమస్యనైనా తట్టుకొనే శక్తి కేసీఆర్‌కు ఉంది. అంతెందుకు, ఏ రాజకీయ నాయకుడు కూడా పదేళ్లపాటు ఉద్యమాన్ని పట్టుకొని లేరు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా, వెన్నుపోట్లు పొడిచినా, ఆరోపణలు వచ్చినా పట్టుదలగా నిలబడిన ఏకైక నాయకుడు కేసీఆర్.
- ఒక బలమైన ఆయుధంగా ఆయన జాతీయస్థాయిలో తన వాణిని కేసీఆర్ గట్టిగా వినిపించారు. ఆయన పాత్రను ఆయన సమర్థవంతంగా నిర్వహించారు. ఉద్యమానికి ఆయనొక చోదకశక్తిగా ఉన్నారు.